క్లుప్తంగా

స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి



టీఆర్ఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న యాదవ సంఘ నాయకులు

పరిగి: యాదవ సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని బుధవారం ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. యాదవులకు ఏ గ్రామంలో కమిటీహాళ్లు లేవని యాదవులు రాజకీయంగా, ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు యాదన్న ఆవేదన వ్యక్తంచేశారు. వినతిని స్వీకరించిన ఎమ్మెల్యే త్వరలోనే యాదవ సంఘం భవన నిర్మాణాకి భూమి కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఎమ్మెల్యే కోటా కింద నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు రామచంద్రయ్య, మల్లేశ్, రాము, విశ్వనాథ్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సంబరాలు



తాండూరులో సంబరాలు చేసుకుంటున్న బీజేపీ శ్రేణులు

తాండూరు టౌన్: భారత ఉప రాష్ట్రపతిగా ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్ విజయంతో బీజేపీ తాండూరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. బుధవారం స్థానిక అంబేడ్కర్ చౌక్‌లో ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఎన్డీయే ప్రభుత్వానికి తిరుగులేదని, ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తోందని తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. సంబరాల్లో పార్టీ నాయకులు పటేల్ విజయ్, సుదర్శన్ గౌడ్, మల్లేశం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అఖండ సంకీర్తనకు రుద్రారం భజన మండలి



హరినామ సంకీర్తనకు వెళ్తున్న భక్తులు

కొడంగల్ రూరల్: తిరుమలలో 365రోజులు ఏకధాటిగా జరుగుతున్న అఖండ హరినామ సంకీర్తనకు బుధవారం రుద్రారం గ్రామానికి చెందిన వీరాంజనేయ భజన మండలి సభ్యులు తరలివెళ్లారు. వీరికి స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తిరుమలకు బయలుదేరి వెళ్లారు. ఈ నెల 12, 13 తేదీల్లో భజన కార్యక్రమంలో పాల్గొంటామని తెలిపారు. తిరుమలకు వెళ్లిన వారిలో భజన మండలి సభ్యులు డాక్టర్ సంగమేశ్, డాక్టర్ మనోహర్, మాజీ సర్పంచు టి.సాయప్ప, బన్సీలాల్, నాగరాజు, అంబయ్యగౌడ్, మోహన్‌రెడ్డి, టి.సందప్ప, సి.శేఖర్, వి.రాజేష్, పి.శివ తదితరులు ఉన్నారు.

ఉత్తమ సేవలతోనే గుర్తింపు

మండల విద్యాధికారి గోపాల్



శ్రీనివాసులు దంపతులను సన్మానిస్తున్న ఎంఈఓ గోపాల్, ఉపాధ్యాయులు

పరిగి: బాధ్యతతో విధులు నిర్వహించిన వారికి సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని మండల విద్యాధికారి గోపాల్ అన్నారు. మిట్టకోడూర్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహించి, విరమణ పొందిన శ్రీనివాసులుకు బుధవారం పాఠశాలలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తే ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారన్నారు. శ్రీనివాసులు దంపతులను ఘనంగా సన్మానించారు. హెచ్ఎం బుద్దదేవ్, జాంప్ల, ఉపాధ్యాయులు శ్రీనివాస్ ఉన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

మర్పల్లి: మల్లికార్జునగిరి మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు లక్ష్మయ్య (62) అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పబ్బే మధుకర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. లక్ష్మయ్య మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటని ఆవేదన వ్యక్తంచేశారు.

యువ వికాసమేదీ!

- అయోమయంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులు
- అర్హులను ఎంపిక చేశామని గతంలోనే హడావుడి
- పథకం అమలుపై ప్రభుత్వం నుంచి స్పష్టత కరువు
- ఆశగా ఎదురు చూస్తున్న నిరుద్యోగ యువత



దౌల్తాబాద్ ఎంపీడీఓ కార్యాలయం

దౌల్తాబాద్: నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు నోచుకోవడం లేదు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ముగిసినా తుది జాబితాలను విడుదల చేయడం లేదు. రాష్ట్ర ఆవతరణ దినోత్సవం సందర్భంగా లోన్ మంజూరు పత్రాలను అందిచేందుకు చర్యలు చేపట్టగా చివరి నిమిషంలో వాయిదా పడింది. అయితే రాష్ట్ర మంత్రి వర్గంలోనూ ఏ నిర్ణయం తీసుకోలేదు. దీంతో పథకంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న యువత నిరాశకు గురవుతున్నారు. మండలంలో రాజీవ్ యువ వికాసం పథకానికి వేలాది మంది దరఖాస్తు చేసుకున్నారు. మండలానికి ఇచ్చిన లక్ష్యం ప్రకారం రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు రుణాలను అందజేస్తామని ప్రభుత్వం ముందుగా ప్రకటించింది. అనివార్య కారణాల వల్ల వాయిదా వేయడంతో దరఖాస్తుదారులు అయోమయంలో పడ్డారు. ప్రభుత్వం ప్రకటన ఎప్పుడొస్తుందా అని చూస్తున్నారు.

లోతుగా విచారిస్తేనే...

రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి మండలంలో సుమారు 2వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి ఇందులో విచారణ చేసి అనర్హులను పక్కన పెట్టారు. బ్యాంకు పూచీకత్తు తర్వాత మండల స్థాయి కమిటీలు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తుది జాబితాలు రూపొందించారు. ఈ పథకంలో రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు వివిధ యూనిట్లు కోసం దరఖాస్తులు భారీగా వచ్చాయి. మరింత లోతుగా విచారణ చేసిన తర్వాత లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఇప్పటి వరకూ పురోగతి లేదు. దీంతో అర్హులైన ఎంతో మంది ఆశగా ఎదురు చూస్తున్నారు.

అప్పట్లో హడావుడి



రాజీవ్ యువ వికాసం పథకం పేరుతో నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అర్హులను ఎంపిక చేశామని హడావుడి చేశారు. తీరా రాష్ట్ర ఆవతరణ దినోత్సవం రోజు మంజూరు పత్రాలు ఇస్తామన్నారు. నేటికీ పథకం ఊసే లేదు. – వెంకటేశ్, యువజన ప్రతినిధి, దౌల్తాబాద్

గైడ్‌లైన్స్ రాలేదు



రాజీవ్‌యువ వికాసం పథకం గురించి ఇప్పట్లో ఎలాంటి గైడ్‌లైన్స్ రాలేదు. అప్పట్లో మండలంలో 2వేల వరకు దరఖాస్తులు వచ్చాయి. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే రుణాలు అందించేందుకు చర్యలు తీసుకుంటాం. అప్పటి వరకు వేచి చూడాల్సిందే. – శ్రీనివాస్, ఎంపీడీఓ, దౌల్తాబాద్

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది



దుద్యాల: సన్మాన కార్యక్రమంలో మండల ఉత్తమ ఉపాధ్యాయులు

ఎంఈఓ విజయ రామారావు

దుద్యాల్: ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని మండల విద్యాధికారి విజయ రామారావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మండల ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేది ఉపాధ్యాయులేనన్నారు. సమాజాభివృద్ధిలో వారి పాత్ర కీలకమన్నారు. మండల వ్యాప్తంగా ఎంపికైన 14 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు కీలకం..



తాండూరు రూరల్: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ, పీఆర్టీయూ నాయకులు

తాండూరు రూరల్: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు జొన్నల వినోద్‌కుమార్, పట్లోళ్ల పురుషోత్తంరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులతో పాటు ఎమ్మార్సీ కార్యాలయ సిబ్బందికి శాలువా, పూలమాలలతో పాటు జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, నాయకులు నాగప్ప, జైపాల్‌రెడ్డి, నర్సిరెడ్డి, కిష్టప్ప పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

యాలాల: మండలంలోని దౌలాపూర్ సబ్ స్టేషన్ జరిగే మరమ్మతుల కారణంగా గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్‌లో పీరియాడికల్ టెస్టింగ్ కారణంగా మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలని వారు కోరారు.

చినుకు పడితే చిత్తడే



లక్ష్మీనారాయణపూర్ వద్ద రోడ్డు దుస్థితి

యాలాల: మండల పరిధిలో కొనసాగుతున్న జాతీయ రహదారి పనుల్లో భాగంగా పలు చోట్ల రోడ్డు అధ్వానంగా మారింది. బుధవారం మధ్యాహ్నం కురిసిన వర్షం కారణంగా లక్ష్మీనారాయణపూర్ సమీపంలో రోడ్డంతా చిత్తడిగా మారింది. దీంతో వాహనదారులకు తిప్పలు తప్పలేదు.

బాధితులకు న్యాయం చేయాలి

- ప్రజా సంఘాల నాయకుల డిమాండ్
- కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డికి వినతి



కడా ప్రత్యేకాధికారికి వినతిపత్రం అందిస్తున్న ప్రజా సంఘాల నాయకులు, బాధితులు

కొడంగల్ రూరల్: రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్లు కోల్పోతున్న పేద దళితులు, బీసీలు, మైనారిటీలకు న్యాయం చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని కడా కార్యాలయంలో ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 75కుటుంబాలకు చెందిన వారికి దిక్కుతోచని పరిస్థితి నెలకొందని వాపోయారు. తాత్కాలిక పద్ధతిలో బాధితులకు ఏవైనా స్థావరాలు ఏర్పాటుచేస్తూ వాటిలో నివాసం ఉండేందుకు అవకాశం కల్పించాలన్నారు. బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. బాధితుల విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బుస్స చంద్రయ్య, యు.రమేష్‌బాబు, మాజీ సర్పంచు రమేష్‌బాబు, జి.జగన్మోహన్, ఎస్.మొగులప్ప, ఎం.శ్రీనివాస్, ఎండీ.నియాజ్, ఎండీ.జావిద్, ఎం.శ్రీనివాస్, బి.ఎల్లమ్మ, కె.లక్ష్మణ్, కామదాల పకీరప్ప, మాల వెంకటమ్మ, రాంపురం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు

కాంగ్రెస్ నాయకుడు పేరి రాజేందర్‌రెడ్డి



మొదటి విడత బిల్లు వచ్చిన ఇందిరమ్మ లబ్ధిదారులతో కాంగ్రెస్ నాయకులు

యాలాల: అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పేరి రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాలాల గ్రామానికి మొదటి విడతలో 40 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయన్నారు. వీటిలో 25 మంది లబ్ధిదారులు శరవేగంగా బేస్‌మెంట్ లెవెల్ పనులు పూర్తి చేసుకున్నారన్నారు. వీరందరికి ఇందిరమ్మ పథకంలో భాగంగా మొదటి విడత రూ.లక్ష ఖాతాల్లో జమయ్యాయని తెలిపారు. వీరితో పాటు మరో ఐదుగురు పనులు చేపడుతున్నారని, త్వరలో వారికి రూ.లక్ష జమ అవుతాయన్నారు. నవంబరు నాటికి గృహ ప్రవేశాలు జరిగేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మాజీ సభ్యుడు అక్బర్‌బాబా, ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగయ్య, నాయకులు మోయిజ్, అహ్మద్, మారుతీ, శేఖర్, మైనొద్దీన్, శేఖర్, లాలు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



మీర్జాపూర్‌లో సమావేశంలో మాట్లాడుతున్న బ్యాంకు అధికారులు

పూడూరు: ఆన్‌లైన్ మోసాల పట్ల ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని, సురక్షితమైన లావాదేవీలు జరపాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సికింద్రాబాద్ డీజీఎం రోహిత్‌కుమార్ అన్నారు. పూడూరు బ్యాంకు పరిధిలోని మీర్జాపూర్‌లో బుధవారం జన సురక్ష ఆర్ఈకేవైసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఖాతాదారుడు తమ లావాదేవీలు, ఓటీపీ, ఫోన్ మెసేజీలు ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. బ్యాంకు నుంచి ఎవరూ ఫోన్ చేయరని, ఎలాంటి సమాచారాన్ని ఇతరులకు చెప్పొద్దని తెలిపారు. సైబర్ వలలో పడి ఆర్థిక నష్టానికి గురికావొద్దన్నారు. ఖాతాదారులకు డిజిటల్ పాస్‌బుక్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు నితిన్‌కుమార్, విద్యాధర్, క్రిష్ణవేణి, ఢిల్లీశ్వరరావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో యాత్రాదానం సేవలు

తాండూరు టౌన్: యాత్రాదానం పేరుతో ఆర్టీసీ వినూత్న సేవలను అందుబాటులోకి తెచ్చిందని తాండూరు డిపో మేనేజర్ సురేశ్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అనాథలు, నిరాశ్రయ వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ దేవాలయాలు, పర్యాటక ప్రదేశాలు, విహార యాత్రలకు తీసుకెళ్లే అవకాశాన్ని కల్పించిందన్నారు. దాతలు ఇలాంటి వారి జీవితాల్లో ఎంతో కొంత సంతోషాన్ని నింపేందుకు బస్సు సర్వీసులను ముందస్తుగా బుక్ చేసుకోవాలని సూచించారు. ఇందుకు డిపో మేనేజర్‌ను నేరుగా కలవాలని కోరారు.

ఎక్మాయికి బస్సు సౌకర్యం కల్పించండి



ఆర్టీసీ డీఎంకు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీటీసీ మాజీ సభ్యులు కాశప్ప, పాండు

బషీరాబాద్: తాండూరు నుంచి ఎక్మాయి గ్రామానికి అదనంగా ఆర్టీసీ బస్సు సర్వీసులు నడపాలని ఎంపీటీసీ మాజీ సభ్యులు కాశప్ప, బోయిని పాండు డీఎం సురేశ్‌కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బస్సులు లేకపోవడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో తాండూరు, బషీరాబాద్ ప్రాంతాల్లో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మైల్వార్ నుంచి వచ్చే బస్సులు ప్రయాణికులతో కిక్కిరిసిరావడంతో విద్యార్థులు, ఎక్మాయి ప్రయాణికులకు సీట్లు దొరకడం లేదని, కనీసం నిలబడడానికి కూడా స్థలం లేక ప్రైవేట్ వాహనాల్లో వెళ్తున్నారని ఆరోపించారు. ఇదే విషయాన్ని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. ఫోన్‌లో డీఎంకు మాట్లాడి అదనపు బస్సులు నడపాలని సూచించారు. త్వరలో ఎక్మాయి వరకు బస్సులు నడిపేందుకు డీఎం హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

చట్టాలపై అవగాహన అవసరం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీటీం ఇన్‌చార్జి నర్సింలు

దోమ: ప్రతిఒక్కరూ పోలీస్ చట్టాలు, సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని పరిగి షీటీం ఇన్‌చార్జి నర్సింలు అన్నారు. బుధవారం మండలంలోని బడెంపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో పోలీసు కళాజాతతో కలిసి చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న దాడులు, సైబర్ మోసాలు, ఆర్థిక లావాదేవీలు, బాల్యవివాహాలు, మత్తుపదార్థాల నిషేధం వంటి అంశాలపై ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు, బాలికలు ఎక్కడైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే పోలీసులకు సమాచారం అందించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం శివప్రసాద్, షీటీం సభ్యులు సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



భోజనం పరిశీలిస్తున్న తహసీల్దార్ దీపక్

కొడంగల్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను బుధవారం తహసీల్దార్ దీపక్, నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఎలక్షన్ డీటీ అనిత సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. పాఠశాలలో మౌలిక సౌకర్యాలను పరిశీలించారు. శుభ్రతను పాటించాలన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ఐ రాఘవేందర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



దౌల్తాబాద్: నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు



చాకలి ఐలమ్మ వర్ధంతిలో మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి తదితరులు

వీరవనితకు ఘన నివాళి

రజాకార్లను తరిమికొట్టిన వీరవనిత చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శమని పలువురు కొనియాడారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతిఒక్కరూ ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. రజక సంఘం ఆధ్వర్యంలో పలుచోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు.



పరిగి: చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తదితరులు



తాండూరు టౌన్: బీసీ సంఘం ఆధ్వర్యంలో ..



తాండూరు టౌన్: నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



కుల్కచర్ల: వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న రజక సంఘం నాయకులు



కొడంగల్: పర్సాపూర్‌లో నివాళులర్పిస్తున్న మాజీ సర్పంచ్ సయ్యద్ అంజద్, రజక సంఘం నాయకులు



తాండూరు టౌన్: చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ యాదగిరి, సిబ్బంది

క్లుప్తంగా

స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి



టీఆర్ఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న యాదవ సంఘ నాయకులు

పరిగి: యాదవ సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని బుధవారం ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. యాదవులకు ఏ గ్రామంలో కమిటీహాళ్లు లేవని యాదవులు రాజకీయంగా, ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు యాదన్న ఆవేదన వ్యక్తంచేశారు. వినతిని స్వీకరించిన ఎమ్మెల్యే త్వరలోనే యాదవ సంఘం భవన నిర్మాణాకి భూమి కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఎమ్మెల్యే కోటా కింద నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు రామచంద్రయ్య, మల్లేశ్, రాము, విశ్వనాథ్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సంబరాలు



తాండూరులో సంబరాలు చేసుకుంటున్న బీజేపీ శ్రేణులు

తాండూరు టౌన్: భారత ఉప రాష్ట్రపతిగా ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్ విజయంతో బీజేపీ తాండూరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. బుధవారం స్థానిక అంబేడ్కర్ చౌక్‌లో ప్రజలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఎన్డీయే ప్రభుత్వానికి తిరుగు లేదని, ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తోందని తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. సంబరాల్లో పార్టీ నాయకులు పటేల్ విజయ్, సుదర్శన్ గౌడ్, మల్లేశం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అఖండ సంకీర్తనకు రుద్రారం భజన మండలి




హరినామ సంకీర్తనకు వెళ్తున్న భక్తులు

కొడంగల్ రూరల్: తిరుమలలో 365రోజులు ఏకధాటిగా జరుగుతున్న అఖండ హరినామ సంకీర్తనకు బుధవారం రుద్రారం గ్రామానికి చెందిన వీరాంజనేయ భజన మండలి సభ్యులు తరలివెళ్లారు. వీరికి స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తిరుమలకు బయలుదేరి వెళ్లారు. ఈ నెల 12, 13 తేదీల్లో భజన కార్యక్రమంలో పాల్గొంటామని తెలిపారు. తిరుమలకు వెళ్లిన వారిలో భజన మండలి సభ్యులు డాక్టర్ సంగమేశ్, డాక్టర్ మనోహర్, మాజీ సర్పంచు టి.సాయప్ప, బన్సీలాల్, నాగరాజు, అంబయ్యగౌడ్, మోహన్‌రెడ్డి, టి.సందప్ప, సి.శేఖర్, వి.రాజేష్, పి.శివ తదితరులు ఉన్నారు.

ఉత్తమ సేవలతోనే గుర్తింపు

మండల విద్యాధికారి గోపాల్



శ్రీనివాసులు దంపతులను సన్మానిస్తున్న ఎంఈఓ గోపాల్, ఉపాధ్యాయులు

పరిగి: బాధ్యతతో విధులు నిర్వహించిన వారికి సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని మండల విద్యాధికారి గోపాల్ అన్నారు. మిట్టకోడూర్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా విధులు నిర్వహించి, విరమణ పొందిన శ్రీనివాసులుకు బుధవారం పాఠశాలలో సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తే ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారన్నారు. శ్రీనివాసులు దంపతులను ఘనంగా సన్మానించారు. హెచ్‌ఎం బుద్దదేవ్, జాంప్ల, ఉపాధ్యాయులు శ్రీనివాస్ ఉన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

మర్పల్లి: మల్లికార్జునగిరి మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు లక్ష్మయ్య (62) అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పబ్బే మధుకర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. లక్ష్మయ్య మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటని ఆవేదన వ్యక్తంచేశారు.

యువ వికాసమేదీ!

- అయోమయంలో రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులు
- అర్హులను ఎంపిక చేశామని గతంలోనే హడావుడి
- పథకం అమలుపై ప్రభుత్వం నుంచి స్పష్టత కరువు
- ఆశగా ఎదురు చూస్తున్న నిరుద్యోగ యువత



దౌల్తాబాద్ ఎంపీడీఓ కార్యాలయం

దౌల్తాబాద్: నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు నోచుకోవడం లేదు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ముగిసినా తుది జాబితాలను విడుదల చేయడం లేదు. రాష్ట్ర ఆవతరణ దినోత్సవం సందర్భంగా లోన్ మంజూరు పత్రాలను అందిచేందుకు చర్యలు చేపట్టగా చివరి నిమిషంలో వాయిదా పడింది. అయితే రాష్ట్ర మంత్రి వర్గంలోనూ ఏ నిర్ణయం తీసుకోలేదు. దీంతో పథకంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న యువత నిరాశకు గురవుతున్నారు. మండలంలో రాజీవ్ యువ వికాసం పథకానికి వేలాది మంది దరఖాస్తు చేసుకున్నారు. మండలానికి ఇచ్చిన లక్ష్యం ప్రకారం రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు రుణాలను అందజేస్తామని ప్రభుత్వం ముందుగా ప్రకటించింది. అనివార్య కారణాల వల్ల వాయిదా వేయడంతో దరఖాస్తుదారులు అయోమయంలో పడ్డారు. ప్రభుత్వం ప్రకటన ఎప్పుడొస్తుందా అని చూస్తున్నారు.

లోతుగా విచారిస్తేనే...

రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి మండలంలో సుమారు 2వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి ఇందులో విచారణ చేసి అనర్హులను పక్కన పెట్టారు. బ్యాంకు పూచీకత్తు తర్వాత మండల స్థాయి కమిటీలు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి తుది జాబితాలు రూపొందించారు. ఈ పథకంలో రూ.2 లక్షల నుంచి రూ.4 లక్షల వరకు వివిధ యూనిట్ల కోసం దరఖాస్తులు భారీగా వచ్చాయి. మరింత లోతుగా విచారణ చేసిన తర్వాత లబ్ధిదారులను ఎంపిక చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఇప్పటి వరకూ పురోగతి లేదు. దీంతో అర్హులైన ఎంతో మంది ఆశగా ఎదురు చూస్తున్నారు.

అప్పట్లో హడావుడి



రాజీవ్ యువ వికాసం పథకం పేరుతో నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అర్హులను ఎంపిక చేశామని హడావుడి చేశారు. తీరా రాష్ట్ర ఆవతరణ దినోత్సవం రోజు మంజూరు పత్రాలు ఇస్తామన్నారు. నేటికీ పథకం ఊసే లేదు. – వెంకటేశ్, యువజన ప్రతినిధి, దౌల్తాబాద్

గైడ్‌లైన్స్ రాలేదు



రాజీవ్‌యువ వికాసం పథకం గురించి ఇప్పట్లో ఎలాంటి గైడ్‌లైన్స్ రాలేదు. అప్పట్లో మండలంలో 2వేల వరకు దరఖాస్తులు వచ్చాయి. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే రుణాలు అందించేందుకు చర్యలు తీసుకుంటాం. అప్పటి వరకు వేచి చూడాల్సిందే. – శ్రీనివాస్, ఎంపీడీఓ, దౌల్తాబాద్

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది



దుద్యాల: సన్మాన కార్యక్రమంలో మండల ఉత్తమ ఉపాధ్యాయులు

ఎంఈఓ విజయ రామారావు

దుద్యాల్: ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని మండల విద్యాధికారి విజయ రామారావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మండల ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేది ఉపాధ్యాయులేనన్నారు. సమాజాభివృద్ధిలో వారి పాత్ర కీలకమన్నారు. మండల వ్యాప్తంగా ఎంపికైన 14 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు కీలకం..



తాండూరు రూరల్: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ, పీఆర్టీయూ నాయకులు

తాండూరు రూరల్: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు జొన్నల వినోద్‌కుమార్, పట్లోళ్ల పురుషోత్తంరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులతో పాటు ఎమ్మార్సీ కార్యాలయ సిబ్బందికి శాలువా, పూలమాలలతో పాటు జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, నాయకులు నాగప్ప, జైపాల్‌రెడ్డి, నర్సిరెడ్డి, కిష్టప్ప పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

యాలాల: మండలంలోని దౌలాపూర్ సబ్ స్టేషన్ జరిగే మరమ్మతుల కారణంగా గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్‌లో పీరియాడికల్ టెస్టింగ్ కారణంగా మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలని వారు కోరారు.

చినుకు పడితే చిత్తడే



లక్ష్మీనారాయణపూర్ వద్ద రోడ్డు దుస్థితి

యాలాల: మండల పరిధిలో కొనసాగుతున్న జాతీయ రహదారి పనుల్లో భాగంగా పలు చోట్ల రోడ్డు అధ్వానంగా మారింది. బుధవారం మధ్యాహ్నం కురిసిన వర్షం కారణంగా లక్ష్మీనారాయణపూర్ సమీపంలో రోడ్డంతా చిత్తడిగా మారింది. దీంతో వాహనదారులకు తిప్పలు తప్పలేదు.

ఎక్మాయికి బస్సు సౌకర్యం కల్పించండి



ఆర్టీసీ డీఎంకు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీటీసీ మాజీ సభ్యులు కాశప్ప, పాండు

బషీరాబాద్: తాండూరు నుంచి ఎక్మాయి గ్రామానికి అదనంగా ఆర్టీసీ బస్సు సర్వీసులు నడపాలని ఎంపీటీసీ మాజీ సభ్యులు కాశప్ప, బోయిని పాండు డీఎం సురేశ్‌కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బస్సులు లేకపోవడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో తాండూరు, బషీరాబాద్ ప్రాంతాల్లో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మైల్వార్ నుంచి వచ్చే బస్సులు ప్రయాణికులతో కిక్కిరిసిరావడంతో విద్యార్థులు, ఎక్మాయి ప్రయాణికులకు సీట్లు దొరకడం లేదని, కనీసం నిలబడడానికి కూడా స్థలం లేక ప్రైవేట్ వాహనాల్లో వెళ్తున్నారని ఆరోపించారు. ఇదే విషయాన్ని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. ఫోన్‌లో డీఎంకు మాట్లాడి అదనపు బస్సులు నడపాలని సూచించారు. త్వరలో ఎక్మాయి వరకు బస్సులు నడిపేందుకు డీఎం హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

చట్టాలపై అవగాహన అవసరం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీటీం ఇన్‌చార్జి నర్సింలు

దోమ: ప్రతిఒక్కరూ పోలీస్ చట్టాలు, సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని పరిగి షీటీం ఇన్‌చార్జి నర్సింలు అన్నారు. బుధవారం మండలంలోని బడెంపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో పోలీసు కళాజాతతో కలిసి చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న దాడులు, సైబర్ మోసాలు, ఆర్థిక లావాదేవీలు, బాల్యవివాహాలు, మత్తుపదార్థాల నిషేధం వంటి అంశాలపై ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మహిళలు, బాలికలు ఎక్కడైనా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే పోలీసులకు సమాచారం అందించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శివప్రసాద్, షీటీం సభ్యులు సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన



భోజనం పరిశీలిస్తున్న తహసీల్దార్ దీపక్

కొడంగల్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను బుధవారం తహసీల్దార్ దీపక్, నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఎలక్షన్ డీటీ అనిత సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. పాఠశాలలో మౌలిక సౌకర్యాలను పరిశీలించారు. శుభ్రతను పాటించాలన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్ఐ రాఘవేందర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి

- ప్రజా సంఘాల నాయకుల డిమాండ్
- కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డికి వినతి



కడా ప్రత్యేకాధికారికి వినతిపత్రం అందిస్తున్న ప్రజా సంఘాల నాయకులు, బాధితులు

కొడంగల్ రూరల్: రోడ్డు విస్తరణలో భాగంగా ఇళ్లు కోల్పోతున్న పేద దళితులు, బీసీలు, మైనారిటీలకు న్యాయం చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని కడా కార్యాలయంలో ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 75కుటుంబాలకు చెందిన వారికి దిక్కుతోచని పరిస్థితి నెలకొందని వాపోయారు. తాత్కాలిక పద్ధతిలో బాధితులకు ఏవైనా స్థావరాలు ఏర్పాటుచేస్తూ వాటిలో నివాసం ఉండేందుకు అవకాశం కల్పించాలన్నారు. బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. బాధితుల విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బుస్స చంద్రయ్య, యు.రమేష్‌బాబు, మాజీ సర్పంచు రమేష్‌బాబు, జి.జగన్మోహన్, ఎన్.మొగులప్ప, ఎం.శ్రీనివాస్, ఎండీ.నియాజ్, ఎండీ.జావిద్, ఎం.శ్రీనివాస్, బి.ఎల్లమ్మ, కె.లక్ష్మణ్, కామదాల పకీరప్ప, మాల వెంకటమ్మ, రాంపురం సాయిలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు

కాంగ్రెస్ నాయకుడు పేరి రాజేందర్‌రెడ్డి



మొదటి విడత బిల్లు వచ్చిన ఇందిరమ్మ లబ్ధిదారులతో కాంగ్రెస్ నాయకులు

యాలాల: అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పేరి రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాలాల గ్రామానికి మొదటి విడతలో 40 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయన్నారు. వీటిలో 25 మంది లబ్ధిదారులు శరవేగంగా బేస్‌మెంట్ లెవెల్ పనులు పూర్తి చేసుకున్నారన్నారు. వీరందరికి ఇందిరమ్మ పథకంలో భాగంగా మొదటి విడత రూ.లక్ష ఖాతాల్లో జమయ్యాయని తెలిపారు. వీరితో పాటు మరో ఐదుగురు పనులు చేపడుతున్నారని, త్వరలో వారికి రూ.లక్ష జమ అవుతాయన్నారు. నవంబరు నాటికి గృహ ప్రవేశాలు జరిగేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మాజీ సభ్యుడు అక్బర్‌బాబా, ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగయ్య, నాయకులు మోయిజ్, అహ్మద్, మారుతీ, శేఖర్, మైనొద్దీన్, శేఖర్, లాలు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



మీర్జాపూర్‌లో సమావేశంలో మాట్లాడుతున్న బ్యాంకు అధికారులు

పూడూరు: ఆన్‌లైన్ మోసాల పట్ల ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని, సురక్షితమైన లావాదేవీలు జరపాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సికింద్రాబాద్ డీజీఎం రోహిత్‌కుమార్ అన్నారు. పూడూరు బ్యాంకు పరిధిలోని మీర్జాపూర్‌లో బుధవారం జన సురక్ష ఆర్ఈకేవైసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఖాతాదారుడు తమ లావాదేవీలు, ఓటీపీ, ఫోన్ మెసేజీలు ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. బ్యాంకు నుంచి ఎవరూ ఫోన్ చేయరని, ఎలాంటి సమాచారాన్ని ఇతరులకు చెప్పొద్దని తెలిపారు. సైబర్ వలలో పడి ఆర్థిక నష్టానికి గురి కావొద్దన్నారు. ఖాతాదారులకు డిజిటల్ పాస్‌బుక్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు నితిన్‌కుమార్, విద్యాధర్, క్రిష్ణవేణి, ఢిల్లీశ్వరరావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో యాత్రాదానం సేవలు

తాండూరు టౌన్: యాత్రాదానం పేరుతో ఆర్టీసీ వినూత్న సేవలను అందుబాటులోకి తెచ్చిందని తాండూరు డిపో మేనేజర్ సురేశ్‌కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అనాథలు, నిరాశ్రయ వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ దేవాలయాలు, పర్యాటక ప్రదేశాలు, విహార యాత్రలకు తీసుకెళ్లే అవకాశాన్ని కల్పించిందన్నారు. దాతలు ఇలాంటి వారి జీవితాల్లో ఎంతో కొంత సంతోషాన్ని నింపేందుకు బస్సు సర్వీసులను ముందస్తుగా బుక్ చేసుకోవాలని సూచించారు. ఇందుకు డిపో మేనేజర్‌ను నేరుగా కలవాలని కోరారు.



దౌల్తాబాద్: నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు



చాకలి ఐలమ్మ వర్ధంతిలో మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి తదితరులు

వీరవనితకు ఘన నివాళి

రజాకార్లను తరిమికొట్టిన వీరవనిత చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శమని పలువురు కొనియాడారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతిఒక్కరూ ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. రజక సంఘం ఆధ్వర్యంలో పలుచోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు.



పరిగి: చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తదితరులు



తాండూరు టౌన్: బీసీ సంఘం ఆధ్వర్యంలో ..



తాండూరు టౌన్: నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



కుల్కచర్ల: వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న రజక సంఘం నాయకులు



కొడంగల్: పర్సాపూర్‌లో నివాళులర్పిస్తున్న మాజీ సర్పంచ్ సయ్యద్ అంజద్, రజక సంఘం నాయకులు



తాండూరు టౌన్: చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ యాదగిరి, సిబ్బంది